# ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

◆ కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, నవంబర్ 29 : ఈ నెల 3న సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం గోన్‌పాడ్ సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. లెక్కింపు రోజు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్స్ ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాలు అమర్చాలని ఆదేశించారు. లెక్కింపు సమాచార నిమిత్తం మీడియా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. గురువారం లోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, అధికారులు కిరణ్ కుమార్, సుభాన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.


గద్వాల పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ క్రాంతి

# పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట నిఘా


పోలింగ్ కేంద్రంలో సిబ్బందికి భద్రతా చర్యలపై సూచనలు చేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

◆ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ

ధరూరు, నవంబర్ 29 : పోలింగ్ కేంద్రాల్లో భద్రతపరంగా పటిష్టమైన నిఘా, పర్యవేక్షణ ఉండాలని జోగుళాంబ గద్వాల జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం రాత్రి ఆయా పోలింగ్ కేంద్రాలను ఆయన సిబ్బందితో ప్రత్యేకంగా పరిశీలించారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సొంత గ్రామం బూరెడ్డిపల్లిలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. పోలింగ్ సరళిపై, ఓటర్ల నియమ నిబంధనలపై మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ కచ్చితంగా ప్రతివిషయంలో అప్రమత్తంగా ఉండాలని, మొబైల్‌వాన్ సిబ్బంది రూట్లకు సంబంధించి మీకు అప్పగించిన గ్రామాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు సుధీర్‌కుమార్, పవన్‌కుమార్, 25 మందికి పైగా సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

ధరూరు, నవంబర్ 29 : నేడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాటు చేసిన కేంద్రాలకు బుధవారం ఎన్నికల సిబ్బంది సామగ్రితో చేరుకున్నారు. పోలింగ్ నియమావళి, సూచిక బోర్డులు, ఓటర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల బోర్డులను అమర్చారు. ఆయా పార్టీలకు చెందిన ఏజెంట్స్ పోలింగ్ స్టేషన్‌కు పీవోతో ఏజెంట్ రిజిస్ట్రేషన్‌కు సంప్రదించగా వారికి సంబంధించిన నిబంధనల అంశాలను తెలిపారన్నారు. మండలంలో మొత్తం 28 గ్రామ పంచాయతీల్లో 50 పోలింగ్‌కేంద్రాల ఏర్పాటు చేసి, ప్రతి సెక్షన్‌కు 5మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు సెక్షన్ ఆఫీసర్ అబ్దుల్‌జబ్బార్ తెలిపారు.


గోడలపై పార్టీల అభ్యర్థుల గుర్తులను అతికిస్తున్న ఎన్నికల సిబ్బంది

## ఎన్నికలకు సర్వం సిద్ధం


గట్టులోని దివ్యాంగుల కోసం ర్యాంప్ నిర్మిస్తున్న దృశ్యం

గట్టు, నవంబర్ 29 : శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. మండలంలో 27 గ్రామ పంచాయతీలుండగా 55 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తంగా 46,773 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 22,996 మంది ఉండగా, 23,776 మంది స్త్రీలు ఉన్నారు. ఓటర్లలో పురుషుల కంటే మహిళా ఓటర్లు 780 మంది ఎక్కువగా ఉన్నారు. ఇదిలాఉండగా ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటర్లకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించారు. ఎన్నికలు సజావుగా అయ్యేందుకు పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి బలగాలు నిర్వహిస్తున్నాయి.

## విధుల్లో నిమగ్నమైన సిబ్బంది


గువ్వలదిన్నెలో పోలింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

కేటీదొడ్డి, నవంబర్ 29 : మండలంలోని అన్ని పోలింగ్‌బూత్‌లకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. నేడు పోలింగ్‌కు ఏర్పాట్లకు పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్నికల ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాధికారులు ఏర్పాటు చేశారు. మండలంలో 27,849 మంది ఓటర్లు ఉన్నారు. వీరందరు పలు పోలింగ్‌బూత్‌లలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు


మల్దకల్‌లో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల అధికారులు

మల్దకల్, నవంబర్ 29 : పోలింగ్‌కు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘ టనలు కాకుండా ఎస్పీ ఆదేశాల మే రకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో సమస్యాత్మక ఐదు గ్రామాలను గుర్తించామన్నారు. ఈ గ్రామాల్లో పోలింగ్ సమయంలో ఎలాంటి గొడవలు, ఘటనలు కాకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే మండలాలకు 100 మంది అదనపు పోలీసులు వచ్చారని, అలా గే పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సిబ్బంది కలిసి పని చేస్తారన్నారు.

**సీసీ కెమెరాలతో ప్రత్యేకనిఘా..**

మండలంలో మల్దకల్, ఎల్కూర్, పెద్దపల్లి, మ ద్దెలబండ, పాల్వాయి, గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే మరికొన్ని చోట్ల అదనంగా మరికొన్ని సీసీ కెమెరాలతో నిఘాను పటిష్టం చేశామన్నారు.

**భద్రత చర్యలు పటిష్టం..**

పోలింగ్ సమయంలో మండలంలో ఎక్కడైనాసరే వివిధ కారాణాల వల్ల ఘటనలు కాకుండా పూర్తి స్థాయిలో పోలీసులను మోహరించామన్నారు. భద్రత చర్యలు పటిష్టంగా ఏర్పాట్లు చేశామన్నారు.

**ప్రజలు సహకరించాలి..**

పోలింగ్ సమయంలో ప్రజలు కూడా పోలీస్‌శాఖకు సహకరించాలన్నారు. గుంపులు గుంపులుగా పోలింగ్ కేంద్రానికి రావొద్దన్నారు. ఎవ్వరు ఓటు వారు స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. గొడవలకు తావు ఇవ్వకుండా ప్రతిఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు. కావున ప్రజలు గుర్తించుకోవాలని కోరారు.

**పోలింగ్ స్టేషన్‌కు చేరిన అధికారులు**

నేడు పోలింగ్‌కు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలకు అధికారులు బుధవారం సాయంత్రం చేరుకున్నారు. మండలంలో మొత్తం 52 బూత్‌లు ఉన్నాయి. కాగా మొత్తం ఓటర్లు 42,114 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 20,734, కాగా స్త్రీలు 21,380 మంది ఉన్నారు. జిల్లా కేంద్రం నుంచి ఎన్నికల నిర్వహణకు అధికారులు వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల్లో సీసీ కెమెరాలు, నీటిసౌకర్యం, కరెంట్ సౌకర్యం, జనరేటర్, ఫ్యాన్లు అన్ని మౌలిక వసతులను ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు కల్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830. NT-314461

PLOT FOR SALE
★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434. NT-314453

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794